క్లుప్తంగా

పేద కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు అందజేస్తున్న కొమ్ము రమేష్, తదితరులు

నడిగూడెం : మండలంలోని సిరిపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దుముకుల వెంకటనర్సమ్మ కుటుంబానికి శుక్రవారం వల్లాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొమ్ము రమేష్ తన మిత్ర బృందంతో కలిసి రూ.21 వేల ఆర్థికసాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు కొమ్ము రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో లేళ్ల నరేష్, రెడ్డిమల్ల రాంబాబు, మోర వెంకటేశ్వర్లు, ఎర్రమళ్ల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకోదండరామస్వామి ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్‌కు ఆలయ పూజారి ఎస్‌బీ.వరదాచార్యులు పంచామృతాలు, ఫలరసాలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నం, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, చెన్నూరు బాబు, వందనపు సూర్యప్రకాష్‌రావు, ఎస్‌ఎన్.మూర్తి, మహేష్, మోహన్‌రావు, కృష్ణ, దయాకర్, మోహన్, కృష్ణ, శ్రీధర్, భక్తులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ జీవో 81 ప్రకారం వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన వీఆర్‌ఏల రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్‌ఏల పేస్కేల్ కోసం మద్దతు తెలిపిన అప్పటి టీపీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో వీఆర్‌ఏలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం రాష్ట్ర నాయకులు ఎల్.నరసింహారావు, చెన్నయ్య, సతీష్, దుర్గారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు పార్టీ కండువాలు కప్పుతున్న సంతోష్‌రెడ్డి

మోతె : మండలంలోని బుర్కచర్ల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ గ్రామ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా నిమ్మరబోయిన గోపి, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవి, యూత్ అధ్యక్షుడిగా సిద్ధార్థలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శ్యాంసుందర్‌రెడ్డి, సుశీలమ్మ, ఇంద్రారెడ్డి, భద్రయ్య, ముధుసుదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పశువుల దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు

చిలుకూరు : తమ పశువులను గుర్తు తెలియని వ్యక్తులు తరలించుకుని పోతున్నారని చిలుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పలువురు బాధితులు శుక్రవారం చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉదయం మేత కోసం వెళ్లిన పశువులను కొందరు కాపుకాసి జాతీయ రహదారి నుంచి ఇంజనీరింగ్ కళాశాల వెళ్లే దారిలో కట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని రాత్రిపూట లారీల్లో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన 40 పశువులు దొంగతనానికి గురయ్యాయని పేర్కొన్నారు. తక్షణమే పశువుల దొంగలను పట్టుకోవాలని కోరారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్‌ఐ సురభి రాంబాబు గౌడ్ మాట్లాడుతూ తక్షణమే విచారణ చేసి దొంగలను పట్టుకొని చట్టపరంగా కేసు నమోదు చేస్తామని తెలిపారు.

సేవాగుణం కలిగి ఉండాలి

కోదాడ : ప్రతిఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని కోదాడ వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.ఎస్.రావు అన్నారు. శుక్రవారం కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు కోదాడ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌ఐ తుమ్మలపల్లి రఘు- రాధికలు మజ్జిగ, పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రతిరోజూ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వాసవీ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, వంగవీటి వెంకటగురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నీటి బొట్టు.. ఒడిసి పట్టు



బూరుగడ్డలో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంత



వేపలసింగారంలో నిర్మాణం పూర్తయిన ఇంకుడు గుంత

- భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతల నిర్మాణం
- హుజూర్‌నగర్ మండలంలో 78 ఇంకుడు గుంతలు పూర్తి
- 122 ఇళ్లలో కొనసాగుతున్న నిర్మాణాలు
- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

హుజూర్‌నగర్‌రూరల్ : భూగర్భ జలాలను పెంపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వర్షపు నీటిని, ఇళ్ల నుంచి వృథాగా వెళ్లే నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకించి జల వనరుల్లో నీటి మట్టాలను పెంచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం జలశక్తి అభియాన్ కార్యక్రమం చేపడుతోంది. ఇందులో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఇంటింటికీ ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ప్రజలను చైతన్య పరుస్తున్నారు. కాగా, ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.4 వేలు అందజేస్తోంది.

78 ఇంకుడు గుంతలు పూర్తి..

హుజూర్‌నగర్ మండలంలో ఇంకుడు గుంతల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. మండలంలో మొత్తం 11 గ్రామ పంచాయతీలకు గాను 2024- 2025 సంవత్సరానికి 200 ఇంకుడు గుంతలు మంజూరు కాగా దాదాపు 78 వరకు ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తయింది. మిగిలిన 122 ఇంకుడు గుంతల పనులు నడుస్తున్నాయి. అధికారులు అవగాహన కల్పిస్తుండటంతో ప్రజలు ఇంకుడు గుంతలను నిర్మించుకునేందుకు ముందుకు వ స్తున్నారు. ఎంపీడీఓ లావణ్య, ఈజీఎస్ ఏపీఓ శైలజ, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పనులు పర్యవేక్షిస్తున్నారు. ఇంకుడు గుంతలు వంద శాతం నిర్మించాలని లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నారు



ఇంకుడు గుంతల నిర్మాణంతో కలిగే లాభాలపై అధికారులు మాకు అవగాహన కల్పిస్తున్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండడంతో పాటు బోరు, బావుల్లో నీటి పెంపునకు దోహదపడటమే కాకుండా నీరు వృథా కాకుండా చూడొచ్చు. ప్రతి ఇంటికి తప్పకుండా ఇంకుడు గుంతను నిర్మించుకుంటే వేసవి కాలంలో నీటి ఎద్దడిని నివారించుకోవచ్చు.

– సురభి నాగరాజు, బూరుగడ్డ

వందశాతం నిర్మించడమే లక్ష్యం



మండలంలో వంద శాతం ఇంకుడు గుంతలు నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవడంతో భవిష్యత్‌లో భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటుంది. ఈమేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి.

– శైలజ, ఎంపీఓ, హుజూర్‌నగర్

‘ఉపాధి’ కూలీలు జాగ్రత్తలు పాటించాలి

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష



కలకోవలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

మునగాల : ప్రస్తుత వేసవిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు జాగ్రత్తలు పాటించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ డి.శిరీష కోరారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని కలకోవలో రహదారి ఫార్మేషన్ పనులను పరిశీలించి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. అనంతరం తాడువాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. తదనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఏపీఓ యూ.శైలజ, ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

‘భూభారతి’తో భూ సమస్యలు పరిష్కారం

- ఆర్డీఓ శ్రీనివాసులు



పానుగోడులో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డీఓ శ్రీనివాసులు, అధికారులు

గరిడేపల్లి : భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని పానుగోడు, సర్వారం గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సుల్లో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. గతంలో ధరణి చట్టం ద్వారా పరిష్కారం కాని సమస్యలన్నింటినీ భూ భారతి చట్టంలో పరిష్కరించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత, ఏఎస్‌ఓ రాజేందర్‌రెడ్డి, ఆర్‌ఐలు రాము, ప్రవీణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

మునగాల : నీటి సదుపాయం ఉన్న రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టి అధిక ఆదాయం పొందొచ్చని పతాంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ అధికారి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని రేపాల గ్రామంలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్‌పామ్ సాగు చేపడితే ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాల్గవ సంవత్సరం నుంచి దిగిబడి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకు, అంతర పంటలకు రాయితీ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల యజమాన్యానికి ఒక ఎకరాకు రూ.4,200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకంగా నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఎకరాకు దిగుబడి పది టన్నుల వరకు వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు సాయి, ఆయిల్‌పామ్ రైతు పందిరి పుల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సీసీ కెమెరాల ఆవశ్యకతపై దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ చరమందరాజు

నేరేడుచర్ల : పట్టణంలోని బంగారం దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు కోరారు. శుక్రవారం నేరేడుచర్లలోని బంగారం దుకాణాల వద్దకు వెళ్లి దుకాణాల యాజమానులకు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం వలన అనేక కేసుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్, దుకాణాదారులు రాచకొండ విజయ్, కీతా భద్రయ్య, సైదులు, అరవింద్, లక్ష్మణ్, అమృతాచారి, అంకారావు, అశోక్‌చారి ఉన్నారు.

ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం.. హర్షణీయం



భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్న ముస్లింలు

హుజూర్‌నగర్ : పహల్గాం ఉగ్ర దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం హర్షణీయమని ముస్లిం మత గురువు మౌలానా అబ్దుల్ రహీమ్ అన్నారు. పాకిస్తాన్‌పై పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శుక్రవారం హుజూర్‌నగర్‌లో ముస్లింలు సెల్యూట్ చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్లకార్డులు ప్రదర్శించారు. ఉగ్ర దాడిలో మరణించిన వీర జవాన్లకు నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు ఎండీ అజీజ్ పాషా, మున్వర్ అలీ, అబ్దుల్ మజీద్, బిక్కన్, నవాబ్ జానీ, మున్న, నయీమ్, మిల్లు రహీం, రహమతుల్లా, యూసఫ్, మోయిన్, నాగుల్ మీరా, సద్దాం, జానీ, సోహెల్, అక్బర్, ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న తిరుపతమ్మ, ఉపాధ్యాయులు

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ముందస్తు బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యాపకుల ఇంటింటి ప్రచారం

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం శుక్రవారం నడిగూడెం, బృందావనపురం, తెల్లబెల్లి, మునగాల మండలం జగన్నాథపురం, కలకోవ గ్రామాల్లో అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ.. నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాషా, కర్నాటి శ్రీధర్, కృష్ణ, మహేష్, నాగరాజు, ఈశ్వర్, ఉపేందర్, వీరన్న, మదార్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

అపూర్వ కలయిక.. ఆత్మీయ పలకరింపు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, నాటి ఉపాధ్యాయులు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2009 విద్యా సంవత్సరాల్లో ఆరు నుంచి పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. పదిహేనేళ్ల తర్వాత ఒకచోట కలుసుకున్న వారు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందపడ్డారు. ఆనాటి ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంతో మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు వీరారెడ్డి, హమీద్, ఆనంద్‌భాస్కర్, బుచ్చయ్య, లక్ష్మీనారాయణ, కెవిసార్, పూర్వ విద్యార్థులు బోనాల శ్రీధర్, బాణోతు సురేష్‌బాబు, శ్రీను, నరేష్, రేణుక, కళావతి, హమాంబి పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



రాములునాయక్‌ను సన్మానిస్తున్న ఎస్‌ఐ నరేష్, ట్రైనీ ఎస్‌ఐ సురేష్‌రెడ్డి, నాయకులు

గరిడేపల్లి : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎస్‌ఐ చలికంటి నరేష్, ట్రైనీ ఎస్‌ఐ సురేష్‌రెడ్డి అన్నారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్‌ఐ రాములునాయక్ బదిలీపై నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఎస్‌ఐ రాములునాయక్ నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. అనంతరం పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ.. రాములునాయక్ నీతీ నిజాయితీతో పని చేశారని అన్నారు. ఇలాంటి వారు పోలీస్ శాఖలో అరుదుగా ఉంటారని అన్నారు. నాయకులు షేక్ యాకూబ్, కేసరి నాగయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం



వైద్య శిబిరంలో డాక్టర్, సిబ్బంది, ప్రజలు

గరిడేపల్లి : టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గరిడేపల్లి మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మందికి క్షయ నిర్ధారణ పరీక్షలు చేశారు. అనంతరం మండల వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ.. టీబీ రహిత భారత్‌ను నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ ఎం.శారద, సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, ఎల్‌టీ ఉపేందర్, ఏఎన్‌ఎం కవిత, ఆశా కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కాలువ వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం హుజూర్‌నగర్‌లోని బీసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వర్లుకు ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్‌రావు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొడ్డు గోవిందరావు, రాయల వెంకటేశ్వర్లు, గూడెపు దీప, చేపూరి నరసింహచారి, కర్నె కృష్ణ, ఓరుగంటి మధు, శెట్టి శ్రీనివాస్, క్రాంతి, బాలు పారేపల్లి నరసింహారావు, తంగెళ్లపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు.

వాసవి యూత్ క్లబ్ సేవలు అభినందనీయం



చలివేంద్రం ప్రారంభిస్తున్న రామకృష్ణ

కోదాడరూరల్ : కోదాడ వాసవి యూత్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం దాతలు ఓరుగంటి ధనలక్ష్మి నారాయణ డైమండ్ జ్యూయలరీ నిర్వాహకులను సన్మానించారు. కార్యక్రమంలో వెంకటగురుమూర్తి, పబ్బా గీత, చల్లా విజయశేఖర్, వంగవీటి లోకేష్, పాలిశెట్టి నవీన్, జగిని ప్రసాద్, సతీష్‌బాబు, శ్రీనివాసరావు, భరత్‌కుమార్, సైదారావు ఉన్నారు.

రుణం చెక్కు అందజేత

గరిడేపల్లి : దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కీతవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఎల్‌టీ రుణాలు తీసుకున్న ఎస్‌కె.సైదా హుస్సేన్‌కు చెక్కు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీఈఓ కనకయ్య, అంజయ్య, సాయిలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రసాభాసాగా ఆలయ భూముల కౌలు వేలం



ఈఓతో వాగ్వాదానికి దిగిన రైతులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయ భూముల కౌలు వేలం పాట రసాభాసాగా మారింది. బూరుగడ్డ రెవెన్యూలోని సర్వే నెంబర్ 642, 645 లో ఉన్న 2 ఎకరాల 8 గుంటల వ్యవసాయ భూమికి మాత్రమే శుక్రవారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఇటీవల కరపత్రం విడుదల చేశారు. ఆలయానికి చెందిన 581 ఎకరాల భూములు మొత్తానికి వేలంపాట నిర్వహించకుండా కేవలం రెండు ఎకరాల 8 గుంటలకు మాత్రమే నిర్వహించడం ఏంటని శుక్రవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన వేలంపాటలో రైతులు అధికారులను ప్రశ్నించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కానీ రైతులకు సరైన సమాధానం చెప్పకుండానే అధికారులు వేలం పాటను కొనసాగించారు. కౌలు రైతులు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. 2 ఎకరాల 8 గుంటల వ్యవసాయ భూమికి ఒక ఏడాదికి ఎకరాకు రూ. 1.5 లక్షల చొప్పున రెండు సంవత్సరాలకు కలిపి రూ.2. 10 లక్షలకు సోమగాని వరప్రసాద్ వేలం పాడి కౌలు భూమికి దక్కించుకున్నట్లు దేవాదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ప్రధాని ఏడుకొండలు, ఈవో లక్ష్మణరావు తెలిపారు. అనంతరం 581 ఎకరాల ఆలయ భూములకు వేలం నిర్వహించాలని రైతులు, నాయకులు ఈఓకు వినతిపత్రం అందజేశారు. హుజూర్‌నగర్ ఎస్‌ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. వేలంపాటలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, షేక్ అలీపాషా, పరుశురాం, ఆంజనేయులు, ధర్మకర్తలు, పలువురు కౌలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులతో క్రీడల్లో నైపుణ్యం



కోదాడరూరల్ : విద్యార్థులతో వాలీబాల్ క్రీడా మాజీ జాతీయ క్రీడాకారుడు సుధాకర్‌రెడ్డి, తదితరులు

కోదాడరూరల్ : సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యం సాధించాలని వాలీబాల్ క్రీడా మాజీ జాతీయ క్రీడాకారుడు, శాంతిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ చందా సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ మండలంలోని గుడిబండలో జిల్లా యువజన క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలో పలు మెళకువలు నేర్పారు. అనంతరం క్రీడాకారులకు వాలీబాల్స్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం.విమలకుమారి, పీడీ పార్వతి, ఫౌండేషన్ సభ్యులు బ్రహ్మారెడ్డి, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



గరిడేపల్లిలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ చత్రునాయక్

గరిడేపల్లి : సమ్మర్ క్యాంప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. శుక్రవారం మండలంలో గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు క్యారమ్, చెస్, స్కిప్పింగ్, వాలీబాల్, డ్యాన్స్, యోగా వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ధనమ్మ, అంబేద్కర్, బాబు, సీఆర్పీలు, రామకృష్ణ, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాములు, ఉమ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందజేత



నేరేడుచర్ల : విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శుక్రవారం నిమ్మల పాండురంగారావు ఆర్థిక సహాయంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, యూసుఫ్, పూర్ణచంద్రారెడ్డి, శ్రీను, కనకయ్య, ఉపాధ్యాయులు యాదగిరి, బాలు, నగేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్‌రావు, గుండా సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి కొత్త లక్ష్మణ్, పాలిశెట్టి వెంకటేశ్వర్లు, నటరాజ్, చెరుకు రాము, వాసు, గోపాలకృష్ణ, శ్రీను, పుల్లయ్య తదితరులున్నారు.

ఎర్రవరం ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నలజాల శ్రీనివాసరావు

కోదాడరూరల్ : మండలంలోని ఎర్రవరం దూళ్లగుట్ట బాల ఉగ్రనరసింహస్వామి ఆలయంలో స్థానిక పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు – కృష్ణారాణి దంపతులు శుక్రవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తమ కుమార్తె అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసి ప్రముఖ కంపెనీలో ఉన్నతమైన ఉద్యోగం సాధించిన సందర్భంగా ఆలయంలో మొక్కులు చెల్లించి అన్నదానం చేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నలజాల జగన్నాథం, నాగేశ్వరరావు, రావుల వెంకటేశ్వర్లు, కొండల్, కర్రి సుబ్బారావు, సాతులూరి భాస్కర్‌రావు, సుదర్శన్ పాల్గొన్నారు.

యుద్ధంలో భారత్ విజయం సాధించాలని పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత సైనికులు విజయం సాధించాలని, భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ శుక్రవారం హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చలపతి, అర్చకులు అలహరి నర్సింహాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు